టీపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

డి.మల్లయ్య

ఖానాపురం, సెప్టెంబర్ 17: టీపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ తెలిపారు. అధ్యక్షుడిగా ఖానాపురం జడ్పీహెచ్ఎస్ టీచర్ డి.మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ఖానాపురం ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు మైస శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కరుణాకర్, సోమలక్ష్మి, కార్యదర్శులుగా జె.సారయ్య, శోభారాణి, రమాదేవి, జిల్లా కౌన్సిలర్‌గా గంజి లక్ష్మీపతి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా లక్ష్మీపతి, పరిశీలకుడిగా వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

మహిళలు స్వయం ఉపాధి పొందాలి

వర్ధన్నపేట, సెప్టెంబర్ 17: మహిళలు సంఘాల ద్వారా తీసుకునే రుణాలతో స్వయం ఉపాధి పొందాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఇల్లందకు చెందిన మణికంఠ సంఘానికి రూ. 3 లక్షలు మొబైల్ టిఫిన్ క్యాంటిన్ కోసం మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా తీసుకునే రుణాన్ని ఇంటి అవసరాలకు వాడుకోకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ఐదుగురికి గాయాలు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 17: కట్రాల సమీపంలో జాతీయ రహదారిపై ఆటో బోల్తాపడి పలువురికి గాయాలైన ఘటన మంగళవారం ఉదయం జరిగింది. వర్ధన్నపేట నుంచి వరంగల్ వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో ఉదయం రహదారిపై అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న నలుగురు ప్రయాణికులతోపాటు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్‌కుమార్ క్షతగాత్రులను అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

నెక్కొండ: మండలకేంద్రంలో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పర్వతగిరి: తెలంగాణతల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సీఎం వైఖరిపై భగ్గుమన్న బీఆర్ఎస్

- సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఎలా పెడతారు?
- బీఆర్ఎస్ నాయకుల సూటి ప్రశ్న
- జిల్లావ్యాప్తంగా నిరసనలు
- తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం
- తెలంగాణ అస్తిత్వాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్ సర్కార్
- బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ధ్వజం

చెన్నారావుపేట: తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నర్సంపేట, సెప్టెంబర్ 17: హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని నెలకొల్పి తెలంగాణతల్లిని అవమానించారని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ విగ్రహాన్ని ఎలా పెడతారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సెక్రటరియట్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాలతో రేవంత్‌రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు నర్సంపేటలోని తెలంగాణతల్లి విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ తెలంగాణతల్లిని అవమానిస్తారా? తెలంగాణ ఆత్మతో ఆడుకుంటారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఊపిరి తీస్తున్నారని, తెలంగాణ ఆత్మగౌవాన్ని అవహేళన చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ మలిదశ పోరాట దిక్సూచిని దెబ్బతీస్తూ తెలంగాణ అమరజ్యోతి సాక్షిగా ఘోర అపచారం చేశారని మండిపడ్డారు. తెలంగాణ స్వపరిపాలన సౌధం ఎదుట స్వార్థ రాజకీయాలకు తెరతీశారని విమర్శించారు. నాలుగు కోట్ల ప్రజల గుండెచప్పుడైన తెలంగాణతల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాహుల్‌గాంధీ తండ్రి విగ్రహం పెట్టారని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను క్షమించరని హెచ్చరించారు. తెలంగాణతల్లిని అవమానించిన రేవంత్‌రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, దేవోజు తిరుమలా సదానందం, గందె రజితా చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవీ సుధాకర్‌రెడ్డి, నాయకులు బండి రమేశ్, మండల శ్రీనివాస్, వాసం కరుణ, చింతం విజయరాణి, యాదగిరి, ప్రభాకర్‌రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, రావుల సతీశ్, బీరం నాగిరెడ్డి, సాలయ్య, రవి, నరేందర్, శివరాత్రి స్వామి, రాయరాకుల సారంగం, రాజు, స్వామి, కరుణాకర్, సాంబయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

విగ్రహాలకు పాలతో అభిషేకం

నెక్కొండ/రాయపర్తి/చెన్నారావుపేట/పర్వతగిరి: సచివాలయం ఎదుట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు నెక్కొండలో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్‌నాయక్, మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజనా హరికిషన్‌నాయక్, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, మండల నాయకులు కారింగుల సురేశ్, ఈదునూరి వెంకన్న, ఖలీల్, రావుల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, నెక్కొండలోని తెలంగాణతల్లి కూడలిలో కొణిజేటి భిక్షపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాయపర్తి మండలం శివరామపురంలోని తెలంగాణతల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ మాట్లాడుతూ ఐదు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా సచివాలయ ప్రాంగాణంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని నెలకొల్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణతల్లిపై తన అక్కసును ప్రదర్శించాడని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి, మండల నాయకులు ఆకుల సురేందర్‌రావు, జినుగు అనిమిరెడ్డి, పూస మధు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, వేముల రమేశ్, పారుపల్లి సుధాకర్‌రెడ్డి, అంద్రెడ్డి యాకూబ్ రెడ్డి, అయిత రాంచందర్, చందు రామ్‌యాదవ్, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు. చెన్నారావుపేటలోని తెలంగాణతల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సురేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీను, కుమారస్వామి, గణేశ్, సాంబయ్య, నర్సింగరావు, బోడ మురళి, రాజేందర్, రాజు, సుమన్‌రాథోడ్ తదితరులు క్షీరాభిషేకం చేశారు. పర్వతగిరిలోని చౌరస్తాలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు నేతృత్వంలో తెలంగాణతల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్‌లు తౌటి దేవేందర్, పంజా మహేశ్, ఏర్పుల శ్రీనివాస్, బండి సంతోష్, బీఆర్ఎస్ నాయకులు చిన్న మాధవరావు, వెంకట్రాజ్యం, బూర శ్యామ్, సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, ఎస్టీసెల్ నాయకులు భద్రూనాయక్, రంగు కుమార్ గౌడ్, జిల్లా శ్రీనివాస్, బరిగెల విజయ, శనిగరం శశిరేఖ, పార్టీ గ్రామాల అధ్యక్షులు వంశీరావు, గడ్డి యాకయ్య, చిరుత విజయ్, రాజు, బైరి రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే, కొంకపాక చౌరస్తాలో మాజీ ఎంపీటీసీ మోహన్‌రావు, మాజీ సర్పంచ్‌లు వర్కాల రమేశ్, గోపగాని రాజు తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు.


హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

రేపు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి ప్రారంభం

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక కృషితో ఏర్పాటైన నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రిని గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించనున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు జరుగనున్న కార్యక్రమానికి రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, చింతపండు నవీన్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు కానున్నారు. నర్సంపేట-కొత్తగూడ ప్రధాన రహదారిలోని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సమీపంలో అధికారులు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట ఆర్ అండ్‌బీ డీఈ రమాదేవి, ఏఈ సతీశ్, ఏసీపీ కిరణ్‌కుమార్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేటటౌన్ సీఐ రమణమూర్తి, నాయకులు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కర్నాటి పార్వతమ్మ, బానోత్ లక్ష్మణ్‌నాయక్, భూక్యా గోపాల్‌నాయక్, పెండ్యాల మధు, గజ్జి రాజు, నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, గ్రేటర్ వరంగల్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

ఘనంగా విశ్వకర్మ జయంతి

గిర్మాజీపేట/గీసుగొండ, సెప్టెంబర్ 17: విశ్వకర్మ జయంతిని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత సమక్షంలో గ్రేటర్ వరంగల్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉల్లి వెంకటేశ్వర్లు సంఘం సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత, వెంకటేశ్వర్లు విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి మాలార్పణం చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే, జేపీఎన్ రోడ్‌లోని విశ్వకర్మవీధిలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ భగవానుడి జయంతికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. కమిటీ సభ్యులు ఐదు వేల మందికి అన్నదానం చేశారు. అలాగే, పెద్దాపురానికి చెందిన 15 ఏండ్ల అమ్మాయికి ఒకే కిడ్నీ ఉండడంతో చికిత్స కోసం ఆమెకు రూ. 30 వేల ఆర్థిక సాయ అందించారు. వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

మండల సమాఖ్య అభివృద్ధికి కృషి

గీసుగొండ, సెప్టెంబర్ 17: మండల సమాఖ్య భవనం ప్రహరీతో పాటు ప్రధాన రహదారి నుంచి సమాఖ్య భవనం వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గీసుగొండ ప్రగతి మండల సమాఖ్య 15వ వార్షిక మహాసభ అధ్యక్షురాలు గూబాల కవిత అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్య అతథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే సమాజం, రాష్ట్రం, దేశం ఆర్థికంగా బలపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, ఏపీఎం సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సింహారెడ్డి

ప్రజలను చైతన్యపరచాలి

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 17: శౌర్యయాత్ర ద్వారా ప్రజలను మేల్కొలిపి రాజకీయ పార్టీల ద్వంద్వ వైఖరిని వివరించాలని ఎమ్మెల్సీ నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.దుర్గయ్య అధ్యక్షతన పోచమ్మమైదాన్‌లో మంగళవారం రాత్రి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శౌర్యయాత్ర తీరును ప్రజలకు వివరిస్తూ, రైతాంగ సాయుధ పోరాటాల విధివిధానాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. సమావేశంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, నాయకులు సీహెచ్.రంగయ్య, ఎం.సాగర్, కర్రి యాదవరెడ్డి, వెంకటేశ్వర్లు, తెల్లం మురళీమధు, కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, రాంప్రసాద్, వేర్నాల కిశోర్, చక్రాల రఘు, మార్త విజయ్‌కుమార్, గడ్డం సుధాకర్, సూదమల్ల అశోక్, చింతం ప్రవీణ్ పాల్గొన్నారు.

గుడిని తొలగించొద్దంటూ నిరసన

ఖానాపురం, సెప్టెంబర్ 17: జాతీయ రహదారి(365) విస్తరణలో వేపచెట్టుతండాలోని హనుమాన్ గుడిని తొలగించొద్దంటూ మంగళవారం తండావాసులు ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. తండావాసులు మూడు కేత్య, మూడు దేవీ మాట్లాడుతూ ఈ ఆలయం తమకు సెంటిమెంట్ అని, గతంలో అధికారులు ప్రయత్నించగా, పనులను అడ్డుకున్నామని, మళ్లీ గుడిని తొలగించి రోడ్డును విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ధరావత్ హేమ, బదావత్ జ్ఞానీ, జీ శ్రీరామ్, మూడు రమేశ్ పాల్గొన్నారు.

అందరి దృష్టి పరిశుభ్రతపై ఉండాలి

నెక్కొండ, సెప్టెంబర్ 17: ఇంటి, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అందరూ దృష్టి సారించాలని ఎంపీడీవో దయాకర్ కోరారు. మండలకేంద్రంలో మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా భాగ్యలక్ష్మి గ్రామైక్య సంఘం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరై సభ్యులందరితో ప్రతిజ్ఞ చేయించారు. మండల సమాఖ్య అధ్యక్షులు మార్త లావణ్య, వీవో అధ్యక్షులు శ్రీదేవి, కార్యదర్శి సరిత, ఏపీఎం శ్రీనివాస్, ఏపీవో జాకబ్, రవీందర్, ఏకాంబ్రం, వెంకటయ్య, మాణిక్యం, సతీశ్ పాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రవికుమార్

గీసుగొండ/కాశీబుగ్గ, సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. దౌర్జన్యాల పాలన నడుస్తోందని విమర్శించారు. విమోచన దినోత్సవానికి స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన నిజాం నవాబుల మెడలు వంచి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛనిచ్చారన్నారు. వల్లభాయ్ పటేల్‌ను స్మరించుకొని తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు సతీశ్, అశోక్ రెడ్డి, ప్రభాకర్, హరిశంకర్, తిరుపతిరెడ్డి, రఘుపతి రెడ్డి, ఎకాంతం, రాంబాబు, మురళీకృష్ణ పాల్గొన్నారు. అలాగే, వరంగల్‌లోని కాశీబుగ్గ జంక్షన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకుడు సముద్రాల పరమేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిద్దోజు శ్రీనివాస్, మేరుగు ప్రకాశ్, నాగవెల్లి సునీల్, పెరుమాళ్ల లక్ష్మణ్, గర్రం సత్యనారాయణ, సొల్లేటి రాఘవాచారి, బొడ్డు రాకేశ్, పోలెపాక మార్టిన్‌లూథర్, గడల కుమార్, ముచ్చర్ల ప్రభాకర్, కడారి రవీందర్, కందుకూరి శ్రీనివాస్, అల్లి అజయ్, చింతం రాజు, కోట సతీశ్, సిరిమల్లె తిలక్, కామకోని రఘుపతి, కోటేశ్వర్ పాల్గొన్నారు.

వరంగల్ గూడ్స్ షెడ్ జంక్షన్ ప్రారంభం

జంక్షన్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 17: స్మార్ట్‌సిటీ నిధులు రూ. 60 లక్షలతో అభివృద్ధి చేసిన వరంగల్ గూడ్స్ షెడ్ జంక్షన్‌ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్లు సీహెచ్.అనిల్‌కుమార్, కావేటి కవిత, ఉమా దామోదర్‌యాదవ్, ఓని స్వర్ణలత, ముప్కమల్ల అరుణ, గుండు చందన, పోశాల పద్మ, భోగి సువర్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

CHANGE OF NAME
I, the undersigned KORE SUBASH (New Name) Previously called KORE SUBHASH (Old Name) R/o H.No. 18-9-94/1, Kareemabad, Warangal Dist.-506002. T.S. India Solemnly Declare.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పూజలు చేస్తున్న చల్లా దంపతులు

నాగేంద్రస్వామికి చల్లా దంపతుల పూజలు

కరీమాబాద్, సెప్టెంబర్ 17: ఉర్సు సుభాష్‌నగర్‌లోని శ్రీవల్లీ దేవసేన సమేత నాగేంద్రస్వామి ఆలయాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. బాద్రపద మాస మంగళవారాన్ని పురస్కరించుకొని నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు జాగర్లపూడి రామశర్మ వారికి మహదాశీర్వచనాలు అందించి, స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఫార్మాసిస్టులకు నోటీసులు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 17: మండలకేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఓ రోగికి కాలం చెల్లిన మందులు ఇచ్చినందుకు సూపరింటెండెంట్ రామ్మూర్తి మంగళవారం ఇద్దరు ఫార్మాసిస్టులకు నోటీసులు జారీ చేశారు. రాయపర్తి మండలానికి చెందిన బండారి అశోక్ ఆసుపత్రికి వచ్చాడు. వైద్య పరీక్షల అనంతరం ఫార్మసీకి వెళ్లిన అతడికి గత నెలలోనే గడువు ముగిసిన మందులు ఇచ్చారు. అశోక్ మందులు వేసుకోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. ఫార్మాసిస్టులు విమలాదేవి, శశిభూషణ్‌కు నోటీసులు జారీ సంజాయిషీ ఇవ్వాలని సూచించారు. విచారణ అధికారిగా డాక్టర్ వెంకటేశ్‌ను నియమించినట్లు రామ్మూర్తి తెలిపారు.

ప్రభుత్వ భూమిలో గోదాములు నిర్మించాలి

చెన్నారవుపేట, సెప్టెంబర్ 17: జల్లి గ్రామంలో పీఏసీఎస్ గోదాములను ప్రభుత్వ భూముల్లోనే నిర్మించాలని తొగరు చెన్నారెడ్డి కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బదావత్ విజేందర్, రాజు, శ్యామ్, యాట శ్రీను, సుభాన్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

గిర్మాజీపేట, సెప్టెంబర్ 17: రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని ఎంతోకాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఒక్క సమస్య పరిష్కారం కాలేదని జిల్లా అధ్యక్షుడు కొండపర్తి శ్రీకాంత్ తెలిపారు. దీంతో బుధవారం నుంచి ఉద్యోగులు సమ్మె చేస్తున్నందున జిల్లాలో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తున్నట్లు పేర్కొనారు.

రెండో రోజూ గంగమ్మ ఒడికి గణనాథులు

- సాయంత్రం వరకు కొనసాగిన నిమజ్జనం
- చివరి సమయంలో భక్తులకు ఇబ్బందులు

చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనమవుతున్న విగ్రహాలు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 17: దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువులో రెండో రోజు మంగళవారం నిమజ్జనం కొనసాగింది. చాలామంది భక్తులు వినాయక విగ్రహాలను అర్ధరాత్రి సమయంలో తీసుకురావడంతో పోచమ్మమైదాన్ నుంచి దేశాయిపేట వరకు వాహనాల రద్దీ ఏర్పడింది. భక్తులు డప్పుచప్పుళ్ల మధ్య ఆటపాటలు, కోలాటాలతో ఊరేగింపు కొనసాగించడంతో తెల్లవారుజాము వరకు కూడా వినాయకులను నిమజ్జనం చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో తెల్లవారుజాము నుంచి ఎక్కువగా గణేశ్ విగ్రహాలను తీసుకురావడంతో చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద సందడి ఏర్పడింది. దాదాపు కిలో మీటర్ వరకు రోడ్డుపై వాహనాలు బారులుతీరాయి. మధ్యాహ్నం తర్వాత మందకొండిగా కొనసాగింది. అయితే, మధ్యాహ్నం పొద్దుపోయిన తర్వాత తీసుకొచ్చిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం సమస్యగా మారింది. అప్పటికే తెప్పల ద్వారా వినాయకులను నిమజ్జనం చేసిన సిబ్బంది తగ్గడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పలేదు. ఇదే అదనుగా భావించిన కొంతమంది సిబ్బంది చెరువులో వినాయకులను నిమ